3వ పాఠం

ఏప్రిల్ 10-16

# అన్ని భావితరములు

**సబ్బాతు మధ్యాహ్నము** ఏప్రిల్ 10

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 3:6; 6:5, 11; 6:18; 9:12-17; యెషయ 4:3; ప్రకటన 12:7.**

**కంఠతవచనం: "అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందిన వాడాయెను" ఆది 6:8.**

బ్యాక్టీరియా యొక్క జాతికి చెందిన సూక్ష్మ జీవులలో ఒక తెగ, సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) సహాయముతో వెతికితేగాని అవి ఉత్తకంటికి కనబడవు. చిన్న వస్తువును పెద్ద వస్తువుగా కనబడునట్లు చేయు సూక్ష్మ దర్శిని సహాయముతో దాని ఆకారమును వెయ్యి రెట్లు వృద్ధి చేసి చూస్తే ఒక బ్యాక్టీరియము పెన్సిల్ మొనతో పెట్టిన చుక్క, బొట్టువలె కనిపిస్తుంది. వేడి తేమ మరియు ఆహారము వంటి అనుకూల పరిస్థితులు వాటికి దొరికితే అవి అతివేగముగా ఆకారములో పెరిగి పక్వదశకు చేరి ఒక కణము రెండు కణములుగా విభజించబడు "సామాన్య విచ్ఛిత్తి పద్ధతి" (సింపుల్ ఫిషన్)లో వృద్ధి చెందుతాయి. ఈ విధముగా ఒక్క బ్యాక్టీరియము సామాన్య విచ్ఛిత్తి పద్ధతిననుసరించి 24 గంటలలో 16 మిలియను (1కోటి 60 లక్షలు) నూతన బ్యాక్టీరియాగా వృద్ధి చెందుతుంది. ఒక 48 గంటలలో వేలాది కోట్లు బ్యాక్టీరియా ఉత్పత్తి అవుతాయి.

ప్రకృతి ప్రపంచములో సూక్ష్మ జీవులు ఎంత వేగముగా వృద్ధి చెందుతాయో అదే రీతిలో మానవుడు పాపములో పడిన తరువాత పాపము కూడా అతి వేగముగా వృద్ధి చెందుతూ వచ్చింది. జ్ఞానముతోను దృఢమైన ఆరోగ్యముతోను మరియు దీర్ఘాయువుతో పునరుత్పత్తికి సంబంధించిన సామర్ధ్యము గల మానవ జాతి దేవుని వదిలి అన్ని రకాలైన పాపు మార్గములను అన్వేషించే క్రమములో వారి సామర్థ్యములను జారత్వము వైపు వెచ్చించారు. సూర్యరశ్మి వలన, రసాయనాల వలన లేక అధిక ఉష్ణోగ్రత వలన బ్యాక్టీరియా నాశనమైపోవచ్చును. కాని హద్దు మించి తిరుగు బాటు చేసిన మానవుని విశ్వ వ్యాపితమైన జలప్రళయముతో నిర్మూలము చేయుటకు దేవుడు సంకల్పించెను.

## ఈ వారం పాఠములోని ముఖ్యాంశములు

దేవుని యొక్క సృష్టికి పాపమేమి చేసినది? నోవహుకు వున్న కొన్ని గుణాలేమిటి? నోవహుతో చేసిన నిబంధనలో ఏ స్వభావ సిద్ధమైన మూలపదార్ధము చేర్చబడినవి? జల ప్రళయమునకు ముందు చేసిన నిబంధనలో దేవుని యొక్క కృప ఏవిధముగా బయలుపర్చెను? జలప్రళయము తరువాత మానవ జాతితో దేవుడు చేసిన నిబంధన మన యెడల ఆయనకున్న విశ్వ ప్రేమను గూర్చి ఏమి బోధిస్తున్నది?

– ఏప్రిల్ 17 సబ్బాతు దినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఏప్రిల్ 11

**పాపు స్వభావము (ఆది 6:5)**

దేవుని యొక్క సృష్టి క్రియ అంతమునకు వచ్చే సరికి దాని విషయమై “చాలామంచిదిగా నుండెను అని దేవుడు తన అభిప్రాయమును వ్యక్తపర్చెను” (ఆది 1:31). అటు తరువాత పాపము ప్రవేశించింది. అక్కడి నమూనా అంతా మారిపోయింది. మునుపటి వలె విషయాలు చాలా మంచిగా లేవు. దేవుని క్రమబద్ధమైన సృష్టి పాపము వలన అసహ్యకరమైన ఫలితములతో తెగిపోయినది. నోవహు దినములకు వచ్చుసరికి ఊహించని రీతులలో అన్నిటియందు తిరుగుబాటు రావడము వలన దుర్మార్గము మానవజాతిని నాశనము చేస్తున్నది. అప్పటి పరిస్థితులను గూర్చి బైబిలు అంతగా వివరించకపోయినను ప్రతి విషయములోను తిరుగుబాటు మరియు మీరుట వలన సహనశీలి, ప్రేమామయుడైన దేవుడు సహితము విసుగుచెందియున్నాడు (ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలు పుటలు 90–92 చూడుడి).

అంత త్వరితముగా అంతటా ఏవిధముగా అన్ని విషయాలు మారిపోయినవి? ఈ ప్రశ్నకు జవాబు కనుగొనుట కష్టముకాకపోవచ్చు. నేడు అనేకమంది ప్రజలు వారి పాపమును చూసుకొని పైవిధముగా ప్రశ్నించుటకు సాహసము చేయలేకపోతున్నారు.

ఈ క్రింద యివ్వబడిన వాక్యాలను చూడుడి. అవి సూచించే ఒక్కొక్క విషయాన్ని వ్రాయండి. క్రమముగా పాపము ఏవిధంగా పెరిగిందో గమనించుడి.

ఆది 3:6 : ..............................................................................

ఆది 3:11-13 ..............................................................................

ఆది 4:5 ..............................................................................

ఆది 4:8 ..............................................................................

ఆది 4:19 ..............................................................................

ఆది 4:23 ..............................................................................

ఆది 6:2 ..............................................................................

ఆది 6:5, 11 ..............................................................................

ఆది 6:5 మరియు, ఏదో ఒక శూన్యములో సంభవించినది కాదు, వాటి ముందు ఒక చరిత్ర వున్నది. ఆ భయంకరమైన స్థితి ఏర్పడుటకు కారణముంది. క్రమేణా పాపము అధికమైనది. శరీరము మీద గాయము ఏర్పడితే దానంతటది బాగుపడునట్లు పాపము ఆవిధముగా బాగుపడదు. పాపమును అదుపు చేయని యెడల అది వృద్ధియగును. పాపమునకు ఆ స్వభావము ఉన్నట్లు జలప్రళయమునకు ముందు కనుగొనుటకు కష్టమైన విషయమేమియు కాదు. ఎందువలనంటే అంతటా మరియు ఇప్పటికి పాపము ఆవిధముగా ఉనికిలో ఉన్నది.

దేవుడు పాపమును ద్వేషించుటలో ఆశ్చర్యపడవలసిన విషయమేమియు కాదు. అది

త్వరలో అంతము కాబోతున్నది. పాపమును తుడిచి వేయాలని దేవుని ఉద్దేశమైనను, పాపులను రక్షించాలని ఆయన కోరుచున్నాడు. దానిని బట్టియే నిబంధన ఏర్పడినది.

సోమవారం ఏప్రిల్ 12

## నోవహు ఒక మానవుడు (ఆది 6:9)

జల ప్రళయమునకు ముందున్న ప్రపంచములో ఎక్కడ చూచినా పాపము అధికముగా ఉన్న సమయములో కూడా నోవహు నీతిపరుడును మరియు తన తరములో నిందారహితుడుగా జీవించెను. పై వాక్యములో నోవహును గూర్చి మీరు ఏమనుకుంటున్నారో వ్రాయండి.

1. నోవహు నీతిపరుడు ..........................................................................
2. నోవహు నిందారహితుడు ..................................................................
3. నోవహు దేవునితో కూడా నడిచినవాడు ................................................

నోవహు దేవునితో రక్షణార్థమైన బాంధవ్యము కలిగినవానిగా ఉన్నాడనుటలో ఎటువంటి సందేహములేదు. దేవుడు అతనితో పని చేయుటకు అనుకూలమైనవాడు. దేవునియందు నమ్మకముంచి ఆయనకు విధేయత చూపించి, ఆయన చెప్పిన విషయాలను వినేవాడైయున్నాడు నోవహు. అందుచేతనే ప్రభువైన దేవుడు తన లక్ష్యమును నెరవేర్చుకొనుటకు నోవహును ఉపయోగించుకొనెను. మరియు నూతన నిబందన గ్రంథములో పేతురు అతనిని గూర్చి సాక్ష్యమిచ్చుచు" నీతిని ప్రకటించిన నోవహు (2పేతురు 2:5) అని చెప్పెను.

**ఆది 6:8 చదువుడి. నోవహుకు మరియు ప్రభువైన దేవునికిని మధ్య ఉన్న బాంధవ్యమును గూర్చి అర్థము చేసుకొనుటకు ఈ వాక్యము మనకు ఏవిధముగా సహాయపడుతుంది?**

---------------------------------------------------

---------------------------------------------------

పరిశుద్ధ లేఖనములలో 'కృప' అనే మాట ప్రప్రథముగా ఈ వాక్యములో కనిపిస్తున్నది మరియు యోగ్యత లేకపోయినను దేవుడు పాపులయెడల కృప చూపించుచున్నాడు అని నూతన నిబంధన గ్రంథములో కనిపించే వాక్యముల యొక్క భావముతో దీని భావము కూడా ఏకీభవిస్తున్నది. అందునుబట్టి నోవహు నీతిమంతుడును మరియు నిందారహితుడైయున్నప్పటికిని అతను కూడా దేవుని యొక్క అనుగ్రహము అవసరమైన పాపియే అని గుర్తించవలసియున్నాము. ఆవిధమైన భావముతో చూచినప్పుడు చిత్తశుద్ధితో ప్రభువైన దేవుని వెంబడించే వారికన్నా నోవహు వేరుగా ఉన్నవాడు కాదు. నోవహు కూడా ప్రభువును వెదికే మనలాంటివాడే అని గ్రహించవలసియున్నాము.

**మనవలెనె నోవహునకు కూడా దేవుని యొక్క కృప అవసరమైనదని గ్రహించినవారమై నోవహు వలె నన్ను గూర్చి "నీతిమంతుడు" మరియు "నిందారహితుడు" మరియు "దేవునితో**

**కూడా నడిచినవాడు" అని ఎవరైనా సాక్ష్యమివ్వగలిగే స్థితిలో నేనున్నానా? అని మనలను మనము ప్రశ్నించుకోవాలి. నిన్ను గూర్చి నీవేమనుకొనుచున్నానో (నీకిష్టమైతేనే) అనే విషయాన్ని సబ్బాతుబడి తరగతిలో చెప్పుము.**

మంగళవారం ఏప్రిల్ 13

## నోవహుతో చేసిన నిబంధన

అయితే నీతో నానిబంధన స్థిరపరచుదును. నీవును నీతో కూడా నీ కుమారులును నీ భార్యయు నీకోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను" ఆది 6:18.

దేవుడు మానవులతో చేసిన బైబిలు సంబంధమైన నిబంధన యొక్క మౌలిక విషయాలు ఇక్కడ యివ్వబడిన ఒక్క వచనములో కన్పిస్తున్నవి. దేవుడు మరియు మానవుడు ఒక ఒడంబడిక లేక ఒప్పందము కుదుర్చుకున్నారు.

మనకు కంటికి కనిపించే వాటికన్నా ఇంకా చాలా విషయాలు అందులో ఉన్నవి. మానవుడు తనవంతుగా, విధేయత కలిగి యుండాలి అనునది ఒక విషయము. నోవహు కుటుంబమంతయు ఓడలోనికి ప్రవేశించాలని దేవుడు చెప్పెను. ఆ మాటలలో నోవహు కుటుంబము చేయవలసిన విషయము ఉన్నది. ఆవిధముగా వారి నుండి జరగనప్పుడు ఆ ఒప్పందము తెగిపోతుంది. ఒకవేళ ఒప్పందము తెగిపోయిన యెడల చివరికి వారికే నష్టము కలుగును. దాని ప్రకారము చూచినయెడల నిబంధనను గైకొనినప్పుడు ఉపకారము పొందువారు మనుష్యులే. ఒకవేళ నిబంధనను గైకొనియుండని యెడల నోవహు మరియు అతని కుటుంబము ఏమైయుండెడిది?

**దేవుడు అది "నా నిబంధన" అని అంటున్నాడు. నిబంధన అని ప్రభువైన దేవుడు పిలిచినయెడల మన ఉద్దేశములో ఏమి తేడా కనిపిస్తుంది?**

ఆ పరిస్థితి ఎంత ప్రత్యేకమైనదైనను మౌలికముగా దైవ మానవ సంబంధము నిబంధనలో ఉన్నట్లు గ్రహించవచ్చును. "నా నిబంధన"ను నోవహుతో స్థాపించినపుడు దేవుడు తన కృపను మరొకసారి కనుపర్చుకున్నాడు. మానవులను వారి పాపముల నుండి రక్షించుటకు దేవుడే ముందుగా స్పందించుటకు తన సుముఖతను తెలియపర్చాడు. ఏది ఏమైనా ఈ నిబంధన సమానమైన ఇద్దరు భాగస్వాముల మధ్య జరిగినది కాదు. తన ప్రేమ ద్వారా పాపులను రక్షించాననే సంతృప్తిని దేవుడు పొందుట ద్వారా అదే ఆయనకు కలిగిన లాభముగా పరిగణిస్తాడు (యెషయా 53:11) నిబంధన ప్రకారము మానవుడే అర్హత లేకపోయినను లాభము పొందేవాడుగా ఉంటాడు.

ఈ సాదృశ్యమును అర్థము చేసుకొండి. తుఫాను మధ్యలో పడవలో నుండి ఒక మనిషి నీటిలో పడగా పడవ మీద ఉన్నవాడు పడిపోయిన వ్యక్తిని కాపాడుటకు ఒక వస్తువును నీటిలోనికి తాడు సహాయముతో విసురుతాను. నీవైతే మాత్రము ఆ వస్తువును గట్టిగా పట్టుకోవాలి అని చెబుతాడు. అయితే నీటిలో పడినవాడు రక్షింపబడాలంటే ఆ వస్తువును పట్టుకొనుటకు అంగీకరించవలసియుంది. దేవునికి మానవునికిని మధ్య ఏర్పడే నిబంధనలో కూడా అదే నియమము అమలులో ఉంటుంది.

**నిబంధనలో కృప వున్నదనే భావమును పైన చెప్పిన సాదృశ్యము ద్వారా మనము అర్థము చేసుకొనుటకు ఎట్లు సహాయపడుతుంది? దీని ద్వారా దేవునితో నీకున్న బాంధవ్యము దేని మీద ఆధారపడియుందో ఎట్లు అర్థం చేసుకొనగలరు?**

**బుధవారం** **ఏప్రిల్ 14**

## గురుతుగా మేఘములో ధనస్సు

"మరియు దేవుడు – నాకును మీకును మీతో కూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనుస్సును ఉంచితిని. అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును" (ఆది 9:12,13).

మేఘములలో ఏర్పడే అందమైన రంగుల ధనుస్సు కన్నా ప్రకృతిలో సహజముగా కనిపించే కొన్ని విషయాలు ఇంకా ఎక్కువ అందంగా ఉంటాయి. ఒక చిన్న బిడ్డ అందమైన మరియు ప్రకాశవంతమైన వెలుగు కమ్మిలు ఆకాశములో ఒక ప్రక్క నుండి మరి యొక ప్రక్కకు వంగియుండే దృశ్యమును చూచి ఆనందపడిన రోజులు ఎవరికి గుర్తు ఉండదు? చివరికి పెద్దవారముగా కూడా తీవ్రమైన రంగులను మేఘములో చూచి ఆనందించని వారు ఎవరుంటారు. అందుచేతనే నేడు కూడా మేఘాలలో ఏర్పడే రంగుల ధనుస్సును అనేక విషయాలకు గురుతుగా వాడుచున్నారు. రాజకీయ సంస్థలతోపాటు, అనేకమైన ఇతర సంస్థలు వారికి గురుతుగా రంగుల ధనుస్సును పెట్టుకుంటారు. ఇంకా ఆలోచించినట్లయితే రంగుల ధనుస్సు మన హృదయము మరియు మనస్సు యొక్క తీగెలను తట్టి లేపుచున్నవి. అవును దేవుని ఉద్దేశము కూడా అదే.

**మేఘాలలో ఏర్పడే ధనుస్సు దేనికి గురుతుగా ఉంటుందని ప్రభువైన దేవుడు చెప్పెను? (ఆది 9:12–17 చూడుడి).**

-------------------------------------------

-------------------------------------------

నేను "నా నిబంధనను" జ్ఞాపకము చేసుకొనుటకు ధనుస్సును ఒక గురుతుగా వాడుకొందును అని దేవుడే చెప్పెను (ఆది 9:15) ఇక్కడ 'నిబంధన' అనే మాటను ఆయన ఉపయోగించుట ఆనందమును కలిగిస్తున్నది. నిబంధన అనే విషయాన్ని ఇక్కడ వాడిన సందర్భమునకు వేరే చోట వాడిన సందర్భమునకు తేడా ఉన్నది. అబ్రహాముతో చేసిన నిబంధన లేక సీనాయి యొద్ద చేసిన నిబంధనలో ఎవరు మేలు పొందుదురో ప్రత్యేకముగా చెప్పడం జరిగింది. కాని వీటికి విరుద్ధముగా ఇక్కడ చేసిన నిబంధన ప్రజలందరకు "సమస్త జీవరాసులకు" (ఆది 9:15) "తరతరములకు" (ఆది 9:12) అని దేవుడు సెలవిచ్చుచున్నాడు. సమస్త శరీరులు ఆయనకు విధేయత చూపించినను లేక చూపించకపోయినను భూమి మీద ప్రతిచోట అందరికి దేవుని మాటలు వర్తించేవిధముగా ఆయన ఈ నిబంధనను చేసెను. ఇతర నిబంధనలలో

దేవునికిని, మానవులకును మధ్య నుండవలసిన బాంధవ్యమును గురించి మాట్లాడెను. ఇక్కడ బాంధవ్యముతో సంబంధము లేకుండా "సర్వలోకమునకు" అని ఆయన సెలవిచ్చుచున్నాడు.

**ఏవిధముగా ఈ నిబంధన కూడా దేవుని యొక్క కృపను బయలుపర్చుచున్నది? ఈ నిబంధనను ప్రారంభించినవారెవరు? ఇందులో చివరికి మేలు పొందువారెవరు?**

మన తరపు నుండి ఒక ప్రత్యేకమైన విధిని నిర్వహించాలనే విషయమును గూర్చి ఈ నిబంధనలో తెలియజేయకపోయినను (దేవుని తరపు నుండి జలప్రళయముతో ఈ లోకము ఇక ఎన్నడు నాశనము చేయకూడదు" అనే నిర్ణయమైతే ఉన్నది). మేఘములలో ఏర్పడే ధనుస్సు దేనికి గురుతుగా ఉందనే విషయాలు తెలుసుకున్న తరువాత దేవునికి విధేయులై జీవించుటకు ఆ జ్ఞానము మనలను ఏవిధముగా ప్రభావితము చేస్తుంది? ధనుస్సును ఆకాశములో చూచినప్పుడు అది మన విధులను గూర్చి ఏమైనా జ్ఞాపకము చేస్తుందా? ధనుస్సుకు సంబంధించిన వృత్తాంతము ద్వారా మనము ఏ పాఠములను నేర్చుకొనగలమో ఆలోచించండి.

గురువారం ఏప్రిల్ 15

## నోవహు మాత్రము మిగిలియుండెను

"నరులతో కూడ పశువులును, పురుగులును, ఆకాశపక్షులును, నేల మీద నున్న జీవరాసులన్నియు తుడిచి వేయబడెను. నోవహును అతనితో కూడ ఆ ఓడలో నున్నవి మాత్రము మిగిలియుండెను" (ఆది 7:23).

బైబిలులో మొదటిసారి "మిగిలిన" లేక శేషము అనే భావమును గూర్చి ఈ వాక్యములో వ్రాయబడెను. "మిగిలిన" అనే మాట పాతనిబంధన గ్రంథములో 'శేషము' (రెమ్నెంట్) అనే వేరొక మాట యొక్క మూలములనుండి తర్జుమా చేయబడినది.

"దేశములో మిమ్మును శేషముగా నిలుపుటకు – మీకు ముందుగా నన్ను దేవుడు పంపించెను" (ఆది 45:6,7).

"సియోనులో శేషించిన వారికి యెరూషలేములో నిలువబడిన వారికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు" (యెషయా 4:3).

"ఆ దినమున శేషించు తన ప్రజల శేషమును విడిపించి రప్పించుటకు యెహోవా రెండవ మారు తన చెయ్యి చాచును" (యెషయా 11:11).

ఈ వాక్యములన్నింటిలో, 'శేషము' అనే మాటలు ఆది 7:23లోని 'మిగిలియుండిన' అనే మాటలకు సంబంధించిన పోలికలు ఉన్నవి.

**ఆది 7:23 మరియు ఇతర ఉదాహరణలను చూడుడి. ఇక్కడ పేర్కొనబడిన శేషము అనే భావము కలిగిన మాటను ఏవిధముగా అర్ధము చేసుకుంటారు? శేషముగా మిగిలిపోవుటకు అక్కడ చుట్టు ప్రక్కలున్న ఏ పరిస్థితులు నడిపించినవి? శేషించబడిన అనే భావమునకు నిబంధన యొక్క భావము ఏవిధముగా సరిపోతుంది?**

---

లోకమును సృష్టించిన దేవుడు జలప్రళయము సమయములో అదే లోకానికి న్యాయాధిపతి అయ్యాడు. ప్రపంచ వ్యాప్తముగా తీర్పు తీర్చబడుచున్న ఆ జలప్రళయము సమయములో సర్వజీవులతో పాటు మానవాళి అంతయు నాశనము కాబోవుచున్నదా? అనే ప్రశ్న వచ్చినది. ఒకవేళ ఆవిధముగా కాని యెడల ఎవరు మిగిలి యుంటారు? ఎవరు శేషించబడిన వారవుతారు?

ఈ విషయములో నోవహు, అతని కుటుంబము శేషించబడిన వారయ్యారు. అయినప్పటికి నోవహు యొక్క రక్షణ అతనితో దేవుడు చేసిన నిబంధనతో సంబంధము కలిగి ఉంది (ఆది 6:18) కనికరము మరియు కృప కలిగిన దేవుని ద్వారా ఆ నిబంధన ఆరంభమైంది. అమలు చేయబడినది వారు దేవునితో ఎంత చక్కగా సహకరించినను ప్రాణాలతో బయటకు వచ్చారంటే వారి యెడల దేవుడు చేసిన కార్యమది. నోవహుతో దేవుడు చేసిన నిబంధన ప్రకారము అతడు విశ్వాసముతో నడుచుకున్నను, అతని నిరీక్షణ కేవలము దేవుని యొక్క కృపయందు మాత్రము ఉన్నది.

**కడవరి దినములలో జరిగే సంఘటనలలో దేవునికి చెందిన ఒక శేషించిన జనాంగము ఉంటుందనే అవగాహనతో నోవహు యొక్క వృత్తాంతముతో పోల్చుకొని శేషించబడిన వారిలో ఒక భాగముగ ఉండుటకు ఏవిధముగా సిద్ధపడగలము? ఆ సమయములో చివరికి ఎక్కడ ఉండబోతున్నామో తేలాలంటే అనుదినము ఎటువంటి తీర్మానములు తీసుకుంటున్నాము?**

**శుక్రవారం** **ఏప్రిల్ 16**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ వ్రాసిన "పితరులు మరియు ప్రవక్తలు" అనే పుస్తకము నుండి జలప్రళయము పుటలు 90-104 మరియు జలప్రళయము తరువాత పుటలు 105-110 చదువుడి.

మేఘములలో ఏర్పడే ఒక ధనుస్సు సహజ సిద్దమైన అద్భుతం. భూమిని ఇక ఎన్నడు జలప్రళయముతో నాశనము చేయనని దేవుడు చేసిన వాగ్దానమునకు అది ఒక గురుతైయున్నది. జలప్రళయము తరువాత వాతావరణ పరిస్థితులలో మార్పులు వచ్చుట చేత అంతకు పూర్వము భూమి మంచుతో కప్పబడియుండగా ఇపుడు వర్షములతో మనుష్యులు భయపడే విధముగా మారిపోయినది. మనుష్యులు వర్షములకు భయపడకుండా ఉండుటకు, వారిని నెమ్మదిపర్చుటకు ఏదో ఒకటి చేయవలసిన అవసరము ఏర్పడినది. ప్రకృతి సంబంధమైన ఒక అద్భుతము ద్వారా దేవుడు తనను తాను బయలుపర్చుకొనుచుండగా ఆత్మీయ మనస్సు దానిని గ్రహించగలదు (రోమా 1:20 చూడుడి). ఆవిధముగా చూచినట్లయితే వర్షము "దీవెనకరమైనదే గాని లోకమంతటిని నాశనము చేసేది కాదు

అని ప్రతి విశ్వాసి నమ్ముటకు రంగుల ధనుస్సు ఒక నిదర్శనముగా ఉన్నది. –ఎస్ డి ఎ బైబిలు వ్యాఖ్యానము, సంపుటి 1, పుట 265.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పురాతన కాలములో ప్రజలు అసంఖ్యాకముగా వృద్ధి చెందారు. లోకము ఒక అడవి ఎద్దువలె అంకె వేయుచున్నది. ఆ సందడికి దేవుడు నిద్రలేచి, ఇతర దేవతల సభలో 'మానవులు పెట్టే కేకలకు నిద్ర రావడము లేదు మరియు భరించలేకుండా ఉన్నాము కాబట్టి, మానవుని నాశనము చేద్దాము అని చెప్పాడు. దానికి మిగిలిన వారు అంగీకరించారు'. జలప్రళయము యొక్క వృత్తాంతము ది ఎడిక్ ఆఫ్ గిల్‌మేష్ తర్జుమా చేసిన వారు ఎస్.జెసాండర్సు (లండన్ : ది పెంగ్విన్ గ్రూపు 1972) పుట 108. జలప్రళయమునకు పైన ఉదహరించిన కారణమును బైబిలు చెప్పిన కారణముతో పోల్చి చూడుడి.
2. దేవుని ద్వారా రాబోవుచున్న తీర్పును గురించి నోవహు చేయవలసిన దానికన్నా ఎక్కువగానే హెచ్చరించాడు. ప్రజలకు రక్షణ అవసరమని వారు తెలుసుకొనేటట్లు ఆయన సేవ ద్వారా చెప్పాడు. రక్షణకు సంబంధించిన యదార్థ విషయాలను ఎందువలన ఎక్కువసార్లు ప్రజలు ఆమోదించరు? రక్షణ కొరకు వారి యెడల దేవునికున్న ప్రణాళికను అంగీకరించుటకు ప్రజలకు అనేక అడ్డంకులు ఉంటాయి. వాటినన్నిటిని ఒక పట్టీగా వ్రాయుము.

## సంక్షిప్తముగా పాఠము

ఈ వారము అధ్యయనములో దేవుడు నోవహుతో చేసిన నిబంధన బైబిలులో మొదటగా చర్చకు వచ్చిన నిబంధనగా గుర్తించడం జరిగింది. దేవుడు తన కృపను మానవ కుటుంబము యెడల చూపించి వారితో రక్షణార్థమైన బాంధవ్యమును కలిగియుండాలని ఆయన కోరియున్నాడు. నోవహు కూడా దేవుడు ఆదేశించిన దానికి కట్టుబడియుండుట చేత దేవదూషణనుండి కాపాడబడి చివరిగా నాశనకరమైన గొప్ప జలప్రళయమునుండి అతను మరియు అతని కుటుంబము రక్షింపబడెను.

"మేఘములలో ధనుస్సు ఏర్పడే విధముగా దేవుడు చేయుటవలన వారికి ఆయన మీద నమ్మకము పెరుగుటయే గాక, అది మానవులు యెడల దైవ కృపకు మరియు మంచితనమునకు జలప్రళయముతో లోకము ఇక ఎన్నడు నాశనము చేయబడదనే దానికి గురుతుగా నిలిచినది" ఎలెన్ జి వైట్ విమోచన వృత్తాంతము. పుట 71.

❄❄❄